# నెహెమ్యా 9వ అధ్యాయము

1 ఈ నెల యిరువది నాలుగవ దినమందు ఇశ్రాయేలీయులు ఉపవాసముండి గోనెపట్టలు కట్టుకొని
తమమీద ధూళిపోసికొని కూడి వచ్చిరి. 2 ఇశ్రాయేలీయులు అన్యజనులందరిలో నుండి ప్రత్యేకింప బడినవారై
నిలువబడి, తమ పాపములను తమ పితరుల పాపములను ఒప్పుకొనిరి. 3 మరియు వారు ఒక జామునేపు
తామున్నచోటనే నిలువబడి, తమ దేవుడైన యెహోవా ధర్మశాస్త్రగ్రంథమును చదువుచు వచ్చిరి, ఒక జాముసేపు
తమ పాపములను ఒప్పుకొనుచు దేవుడైన యెహోవాకు నమస్కారము చేయుచు వచ్చిరి. 4 లేవీయులలో యేషూవ
బానా కద్మీయేలు షెబన్యా బున్నీ షేరేబ్యా బానీ కెనానీ అనువారు మెట్లమీద నిలువబడి, యెలుగెత్తి, తమ దేవుడైన
యెహోవాకు మొఱ్ఱ పెట్టిరి5 అప్పుడు లేవీయులైన యేషూవ కద్మీయేలు బానీ హషబ్నెయా షేరేబ్యా హోదీయా
షెబన్యా పెతహయా అనువారు – నిలువబడి, నిరంతరము మీకు దేవుడైయున్న యెహోవాను స్తుతించుడని చెప్పి
ఈలాగు స్తోత్రము చేసిరి – సకలాశీర్వచన స్తోత్రములకు మించిన నీ ఘనమైన నామము స్తుతింపబడునుగాక. 6
నీవే, అద్వితీయుడవైన యెహోవా, నీవే ఆకాశమును మహాకాశములను వాటి సైన్యమును, భూమిని దానిలో
ఉండునది అంతటిని, సముద్రములను వాటిలో ఉండునది అంతటిని సృజించి వాటినన్నిటిని కాపాడువాడవు.
ఆకాశ సైన్యమంతయు నీకే నమస్కారము చేయుచున్నది. 7 దేవా యెహోవా, అబ్రామును ఏర్పరచుకొని, కల్దీయులు
ఊరు అనుస్థలము నుండి ఇవతలకు అతని రప్పించి అతనికి అబ్రాహామను పేరు పెట్టినవాడవు నీవే. 8 అతడు
నమ్మకమైన మనస్సుగల వాడని యెరిగి, కనానీయులు హిత్తీయులు అమోరీయులు పెరిజ్జీయులు యెబూసీయులు
గిర్గాషీయులు అనువారి దేశమును అతని సంతతివారికిచ్చునట్లు అతనితో నిబంధన చేసినవాడవు నీవే. 9 నీవు
నీతిమంతుడవై యుండి నీ మాట చొప్పున జరిగించితివి. ఐగుప్తులో మా పితరులు పొందిన శ్రమను నీవు చూచితివి,
ఎఱ్ఱసముద్రము నొద్ద వారి మొఱ్ఱను నీవు వింటివి. 10 ఫరోయు అతని దాసులందరును అతని దేశపు జనులందరును
వారియెడల బహు గర్వముగా ప్రవర్తించిరని నీకు తెలియగా నీవు వారియెదుట సూచక క్రియలను
మహత్కార్యాములను చూపించితివి. ఆలాగున చేయుటవలన నీవు ఈ దినమందున్నట్టుగా ప్రసిద్ధనొందితిని. 11
మరియు నీ జనులయెదుట నీవు సముద్రమును విభాగించినందున వారు సముద్రము మధ్య పొడినేలను నడచిరి,
ఒకడు లోతునీట రాయి వేసినట్లు వారిని తరిమినవారిని అగాధ జలములలో నీవు పడవేసితివి. 12 ఇదియుగాక
పగటికాలమందు మేఘస్తంభములో ఉండినవాడవును రాత్రికాలమందు వారు వెళ్లవలసిన మార్గమున వెలుగిచ్చుటకై
అగ్ని స్తంభములో ఉండినవాడవును అయియుండి వారిని తోడుకొనిపోతివి. 13 సీనాయి పర్వతము మీదికి
దిగివచ్చి ఆకాశమునుండి వారితో మాటలాడి, వారికి నీతియుక్తమైన విధులను సత్యమైన ఆజ్ఞలను మేలుకరములైన
కట్టడలను ధర్మములను నీవు దయచేసితివి. 14 వారికి నీ పరిశుద్ధమైన విశ్రాంతి దినమును ఆచరింప నాజ్ఞ ఇచ్చి
నీ దాసుడైన మోషే ద్వారా ఆజ్ఞలను కట్టడలను ధర్మశాస్త్రమును వారికి నియమించితివి. 15 వారి ఆకలితీర్చుటకు
ఆకాశమునుండి ఆహారమును, వారి దాహము తీర్చుటకు బండలో నుండి ఉదకమును తెప్పించితివి. వారికి
ప్రమాణముచేసిన దేశమును స్వాధీనపరచుకొనవలెనని వారి కాజ్ఞాపించితివి. 16 అయితే వారును మా పితరులును

గర్వించి, లోబడనొల్లక నీ ఆజ్ఞలగు చెవియొగ్గక పోయిరి. 17 వారు విధేయులగుటకు మనస్సులేనివారై తమ మధ్య
నీవు చేసిన అద్భుతములను జ్ఞాపకము చేసికొనక తమ మనస్సును కఠినపరచుకొని, తాముండి వచ్చిన
దాస్యపుదేశమునకు తిరిగి వెళ్లుటకు ఒక అధికారిన కోరుకొని నీ మీద తిరుగుబాటు చేసిరి. అయితే నీవు
క్షమించుటకు సిద్ధమైన దేవుడవును, దయావాత్సల్యతలు గలవాడవును, దీర్ఘశాంతమును బహు కృపయు గలవాడవునై
యుండి వారిని  విసర్జింపలేదు. 18 వారు ఒక పోతదూడను చేసికొని – ఐగుప్తులోనుండి  మమ్మును రప్పించిన
దేవుడు ఇదే అనిచెప్పి, నీకు బహు విసుకు పుట్టించినను 19 వారు ఎడారిలో ఉండగా నీవు బహు విస్తారమైన కృప
కలిగినవాడవై వారిని విసర్జింపలేదు; మార్గముగుండ వారిని తోడుకొని పోవుటకు పగలు మేఘస్తంభమును, దారిలో
వారికి వెలగిచ్చుటకు రాత్రి అగ్ని స్తంభమును వారిపైనుండి వెళ్లిపోక నిలిచెను. 20 వారికి బోధించుటకు
నీయుపకారాత్మను దయచేసితివి,  నీవచ్చిన మన్నాను ఇయ్యక మానలేదు; వారి దాహమునకు ఉదకమిచ్చితిని. 21
నిజముగా అరణ్యములో  ఏమియు తక్కువ కాకుండ నలువది సంవత్సరములు వారిని పోషించితివి, వారి వస్త్రములు
పాతగిలిపోలేదు వారి కాళ్లకు వాపు రాలేదు. 22 ఇదియుగాక రాజ్యములను జనములను  వారికప్పగించి, వారికి
సరిహద్దులు ఏర్పరచితివి గనుక, వారు సీహోను అను హెష్బోను రాజుయొక్క దేశమును బాషానునకు రాజైన ఓగు
యొక్క దేశమును స్వతంత్రించుకొనిరి.  23 వారి సంతతిని ఆకాశపు నక్షత్రములంత విస్తారముగా చేసి, ప్రవేశించి
స్వతంత్రించుకొనునట్లు వారి పితరులకు నీవు వాగ్దానము చేసిన దేశములోనికి వారిని రప్పింపగా 24 ఆ సంతతివారు
ప్రవేశించి  ఆ దేశమును స్వతంత్రించుకొనిరి.  నీవు కనానీయులను ఆ దేశవాసులను జయించి, తమకు మనస్సు
వచ్చినట్లు చేయుటకు వారి రాజులను ఆ దేశజనులను వారిచేతికి అప్పగించితివి. 25 అప్పుడు వారు ప్రాకారములుగల
పట్టణములను  ఫలవంతమైన భూమిని స్వాధీన పరచుకొని, సకలమైన పదార్థములతో నిండియున్న యిండ్లను
త్రవ్విన బావులను ద్రాక్షతోటలను ఒలీవ తోటలను బహువిస్తారముగా  ఫలించు చెట్లను వశపరచుకొనిరి. ఆలాగున
వారు తిని తృప్తిపొంది మదించి నీ మహోపకారమునుబట్టి బహుగా సంతోషించిరి. 26  అయినను వారు అవిధేయులై
నీమీద తిరుగుబాటు చేసి, నీ ధర్మశాస్త్రమును లక్ష్యపెట్టక త్రోసివేసి, నీతట్టు తిరుగవలెనని తమకు ప్రకటన చేసిన
నీ ప్రవక్తలను చంపి నీకు బహుగా విసుకు పుట్టించిరి. 27 అందుచేత నీవు వారిని బాధింపగా శ్రమకాలమందు
వారు నీకు మొఱ్ఱపెట్టినప్పుడు ఆకాశమందుండు నీవు ఆలకించి, వారు శత్రువుల చేతిలోనుండి వారిని తప్పించుటకై
నీ కృపాసంపత్తిని బట్టివారికి రక్షకులను దయచేసితిని. 28 వారు నెమ్మదిపొందిన తరువాత నీ యెదుట మరల
ద్రోహులుకాగా నీవు వారిని వారి శత్రువులచేతికి అప్పగించితివి; వీరు వారిమీద అధికారము చేసిరి. వారు
తిరిగివచ్చి నీకు మొఱ్ఱపెట్టినప్పుడు ఆకాశమందుండు నీవు ఆలకించి నీ కృపచొప్పున అనేకమారులు వారిని
విడిపించితివి. 29 నీ ఆజ్ఞలను విధులను ఒకడు ఆచరించిన  యెడల వాటివలన వాడు బ్రదుకును గదా. వారు
మరల నీ ధర్మశాస్త్రమునను సరించి నడుచునట్లు నీవు వారిమీద సాక్ష్యము పలికినను, వారు గర్వించి నీ ఆజ్ఞలకు
లోబడక నీ విధుల విషయములో పాపులై నిన్ను తిరస్కరించి తమ మనస్సును కఠినపరచుకొని నీ మాట
వినకపోయిరి. 30 నీవు   అనేక సంవత్సరములు వారిని ఓర్చి, నీ ప్రవక్తల ద్వారా నీ ఆత్మచేత వారిమీద సాక్ష్యము
పలికితివిగాని వారు వినకపోయిరి; కాగా నీవుఆయా దేశములలోనున్న జనుల చేతికి వారిని అప్పగించితివి. 31

అయితే నీవు మహోపకారివై యుండి, వారిని బొత్తిగా నాశనము చేయకయు విడిచిపెట్టకయు ఉంటివి. నిజముగా
నీవు కృపాకనికరములగల దేవుడవైయున్నావు. 32 చేసిన నిబంధనను నిలుపుచు కృప చూపునట్టి
మహాపరాక్రమశాలివిని భయంకరుడవునగు మా దేవా, అష్షూరు రాజుల దినములు మొదలుకొని యీ దినములవరకు
మా మీదికిని మా రాజుల మీదికిని ప్రధానులమీదికిన మా పితరుల మీదికిని వచ్చిన శ్రమంతయు నీ దృష్టికి
అల్పముగా ఉండకుండునుగాక. 33 మా మీదికి వచ్చిన శ్రమలన్నిటిని చూడగా నీవు న్యాయస్థుడవే; నీవు
సత్యముగానే ప్రవర్తించితివి కాని మేము దుర్మార్గులమైతిమి. 34 మా రాజులుగాని మా ప్రధానులుగాని మా
యాజకులుగాని పితరులుగాని నీ ధర్మశాస్త్రము ననుసరించి నడువలేదు. నీవు వారిమీద పలికిన సాక్ష్యములనైనను
నీ ఆజ్ఞలనైనను వారు వినకపోయిరి. 35 వారు తమ రాజ్యపరిపాలనకాలమందు నీవు తమ యెడల చూపించిన
గొప్ప ఉపకారములను తలంచక, నీవు వారికిచ్చిన విస్తారమగు ఫలవంతమైన భూమిని అనుభవించియుండియు
నిన్ను సేవింపక పోయిరి, తమ చెడునడతలు విడిచి మారుమనస్సు పొందరైరి. 36 చిత్తగించుము, నేడు మేము
దాస్యములో ఉన్నాము, దాని ఫలమును దాని సమృద్ధిని అనుభవించునట్లు నీవు మా పితరులకు దయచేసిన
భూమియందు మేము దాసులమైయున్నాము. 37 మా పాపములను బట్టి నీవు మా మీద నియమించిన రాజులకు
అది అతివిస్తారముగా ఫలమిచ్చుచున్నది. వారు తమకిష్టము వచ్చినట్లు మా శరీరముల మీదను మా పశువులమీదను
అధికారము చూపుచున్నారు గనుక మాకు చాలా శ్రమలు కలుగుచున్నవి.

# Nehemiah 9

1 Now in the twenty and fourth day of this month the children of Israel were assembled with fasting, and with sackclothes, and earth upon them.

2 And the seed of Israel separated themselves from all strangers, and stood and confessed their sins, and the iniquities of their fathers.

3 And they stood up in their place, and read in the book of the law of the LORD their God one fourth part of the day; and another fourth part they confessed, and worshipped the LORD their God.

4 Then stood up upon the stairs, of the Levites, Jeshua, and Bani, Kadmiel, Shebaniah, Bunni, Sherebiah, Bani, and Chenani, and cried with a loud voice unto the LORD their God.

5 Then the Levites, Jeshua, and Kadmiel, Bani, Hashabniah, Sherebiah, Hodijah, Shebaniah, and Pethahiah, said, Stand up and bless the LORD your God for ever and ever: and blessed be thy glorious name, which is exalted above all blessing and praise.

6 Thou, even thou, art LORD alone; thou hast made heaven, the heaven of heavens, with all their host, the earth, and all things that are therein, the seas, and all that is therein, and thou preservest them all; and the host of heaven worshippeth thee.

7 Thou art the LORD the God, who didst choose Abram, and broughtest him forth out of Ur of the Chaldees, and gavest him the name of Abraham;

8And foundest his heart faithful before thee, and madest a covenant with him to give the land of the Canaanites, the Hittites, the Amorites, and the Perizzites, and the Jebusites, and the Girgashites, to give it, I say, to his seed, and hast performed thy words; for thou art righteous:

9And didst see the affliction of our fathers in Egypt, and heardest their cry by the Red sea;

10And shewedst signs and wonders upon Pharaoh, and on all his servants, and on all the people of his land: for thou knewest that they dealt proudly against them. So didst thou get thee a name, as it is this day.

11And thou didst divide the sea before them, so that they went through the midst of the sea on the dry land; and their persecutors thou threwest into the deeps, as a stone into the mighty waters.

12Moreover thou leddest them in the day by a cloudy pillar; and in the night by a pillar of fire, to give them light in the way wherein they should go.

13Thou camest down also upon mount Sinai, and spakest with them from heaven, and gavest them right judgments, and true laws, good statutes and commandments:

14And madest known unto them thy holy sabbath, and commandedst them precepts, statutes, and laws, by the hand of Moses thy servant:

15And gavest them bread from heaven for their hunger, and broughtest forth water for them out of the rock for their thirst, and promisedst them that they should go in to possess the land which thou hadst sworn to give them.

16But they and our fathers dealt proudly, and hardened their necks, and hearkened not to thy commandments,

17And refused to obey, neither were mindful of thy wonders that thou didst among them; but hardened their necks, and in their rebellion appointed a captain to return to their bondage: but thou art a God ready to pardon, gracious and merciful, slow to anger, and of great kindness, and forsookest them not.

18Yea, when they had made them a molten calf, and said, This is thy God that brought thee up out of Egypt, and had wrought great provocations;

19Yet thou in thy manifold mercies forsookest them not in the wilderness: the pillar of the cloud departed not from them by day, to lead them in the way; neither the pillar of fire by night, to shew them light, and the way wherein they should go.

20Thou gavest also thy good spirit to instruct them, and withheldest not thy manna from their mouth, and gavest them water for their thirst.

21 Yea, forty years didst thou sustain them in the wilderness, so that they lacked nothing; their clothes waxed not old, and their feet swelled not.

22 Moreover thou gavest them kingdoms and nations, and didst divide them into corners: so they possessed the land of Sihon, and the land of the king of Heshbon, and the land of Og king of Bashan.

23 Their children also multipliedst thou as the stars of heaven, and broughtest them into the land, concerning which thou hadst promised to their fathers, that they should go in to possess it.

24 So the children went in and possessed the land, and thou subduedst before them the inhabitants of the land, the Canaanites, and gavest them into their hands, with their kings, and the people of the land, that they might do with them as they would.

25 And they took strong cities, and a fat land, and possessed houses full of all goods, wells digged, vineyards, and oliveyards, and fruit trees in abundance: so they did eat, and were filled, and became fat, and delighted themselves in thy great goodness.

26 Nevertheless they were disobedient, and rebelled against thee, and cast thy law behind their backs, and slew thy prophets which testified against them to turn them to thee, and they wrought great provocations.

27 Therefore thou deliveredst them into the hand of their enemies, who vexed them: and in the time of their trouble, when they cried unto thee, thou heardest them from heaven; and according to thy manifold mercies thou gavest them saviours, who saved them out of the hand of their enemies.

28 But after they had rest, they did evil again before thee: therefore leftest thou them in the land of their enemies, so that they had the dominion over them: yet when they returned, and cried unto thee, thou heardest them from heaven; and many times didst thou deliver them according to thy mercies;

29 And testifiedst against them, that thou mightest bring them again unto thy law: yet they dealt proudly, and hearkened not unto thy commandments, but sinned against thy judgments, (which if a man do, he shall live in them;) and withdrew the shoulder, and hardened their neck, and would not hear.

30 Yet many years didst thou forbear them, and testifiedst against them by thy spirit in thy prophets: yet would they not give ear: therefore gavest thou them into the hand of the people of the lands.

31 Nevertheless for thy great mercies’ sake thou didst not utterly consume them, nor forsake them; for thou art a gracious and merciful God.

32 Now therefore, our God, the great, the mighty, and the terrible God, who keepest covenant and mercy, let not all the trouble seem little before thee, that hath come upon us, on our kings, on our princes, and on our priests, and on our prophets, and on our fathers, and on all thy people, since the time of the kings of Assyria unto this day.

33 Howbeit thou art just in all that is brought upon us; for thou hast done right, but we have done wickedly:

34 Neither have our kings, our princes, our priests, nor our fathers, kept thy law, nor hearkened unto thy commandments and thy testimonies, wherewith thou didst testify against them.

35 For they have not served thee in their kingdom, and in thy great goodness that thou gavest them, and in the large and fat land which thou gavest before them, neither turned they from their wicked works.

36 Behold, we are servants this day, and for the land that thou gavest unto our fathers to eat the fruit thereof and the good thereof, behold, we are servants in it:

37 And it yieldeth much increase unto the kings whom thou hast set over us because of our sins: also they have dominion over our bodies, and over our cattle, at their pleasure, and we are in great distress.

38 And because of all this we make a sure covenant, and write it; and our princes, Levites, and priests, seal unto it.